





# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

సోమవారం 15 డిసెంబర్ 2025 | పేజీలు : 10




## జిల్లాలో రెండవ ఫేజ్ పోలింగ్ శాతం 88.80



2లో

## మాటలకు కాదు.. సేవకుడికే విజయం

- -ఓటు కేవలం హక్కు కాదు - గ్రామ అభివృద్ధికి ఆయుధం
- -గ్రామ భవిష్యత్తును తీర్చిదిద్దే ఆయుధం ఓటు
- -వెల్దుర్తి గ్రామ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- -ప్రలోభాలకు లొంగకుండా గ్రామ భవిష్యత్తు కోసం సరైన సర్పంచ్‌ను ఎన్నుకుందాం
- -డబ్బుకి కాదు-అభివృద్ధికే ఓటు

2లో

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలి

## నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి





**శివ్వంపేట ప్రజాజ్యోతి,డిసెంబర్ 14 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వారాల గణేష్ ని భారీ మెజారిటీతో గెలిపించి గ్రామా అభివృద్ధికి బాటలు వేయాలని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,,,, ప్రజలకు పిలుపునిచ్చారు.శివ్వంపేట మండల పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, తాగునీరు,రహదారులు,పారిశుధ్యం, విద్య,వైద్యం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలకు సరైన నిధులు అందించి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలంటే కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు.గత పాలనలో ప్రజా సమస్యలను విస్మరించిన పాలకులకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు,రైతులు,కూలీల పక్షాన నిలబడిందని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతుందని ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు.ప్రతి కార్యకర్త ఇంటింటా ప్రచారం చేసి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు. సర్పంచ్ అభ్యర్థి వారాల గణేష్ మాట్లాడుతూ తన విజయానికి ప్రతి ఒక్కరికి కృషి చేయాలని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు,ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో రెండవ ఫేజ్ పోలింగ్ 88.80శాతం

## మొత్తం 1,72, 656ఓట్లలో పోలైన ఓట్లు 1,53,313

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 14: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సెకండ్ ఫేజ్ ఎన్నికల పోలింగ్ 88.80 శాతం నమోదు అయింది. చేగుంట, మనోరాబాద్, మెదక్, నార్సింగి, నిజాంపేట్, రామాయంపేట, శంకరంపేట (ఆర్), తూప్రాన్ రూరల్ మండలాల్లో ఆదివారం రెండో విడత పోలింగ్ నిర్వహించా రు.రెండో విడత గ్రామపంచా యతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని 08 మండలాల్లో కలిపి మొత్తం 1,72,656 ఓట్లు ఉండగా, 1,53,313 పోల్ అయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పోలింగ్ ముగిసే సమయానికి 88.80 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం. చేగుంట మండలంలో మొత్తం ఓటర్లు 32,197మంది ఉండగా,28,287 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.86 శాతం నమోదు అయింది.

మనోరాబాద్ మండలంలో మొత్తం ఓటర్లు 21,016 మంది ఉండగా, 18,988 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 90.35 శాతం నమోదు అయింది.మెదక్ మండలంలో మొత్తం ఓటర్లు 21,056 మంది ఉండగా, 19,295 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 91.64శాతం నమోదు అయింది.నార్సింగి మండలంలో మొత్తం ఓటర్లు 13,401మంది ఉండగా, 11,928 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**89.01 శాతం నమోదు అయింది.**

శంకరంపేట (ఆర్) మండలంలో మొత్తం ఓటర్లు 29,888 మంది ఉండగా, 26,803 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 89.68 %శాతం నమోదు అయింది. తూప్రాన్ మండలంలో మొత్తం ఓటర్లు 14,982 మంది ఉండగా, 13,181మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.98% శాతం నమోదు అయింది. నిజాంపేట్ మండలంలో మొత్తం ఓటర్లు 20,323 మంది ఉండగా, 17,330మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.27% శాతం నమోదు అయింది రామాయంపేట మండలంలో మొత్తం ఓటర్లు 19,793 మంది ఉండగా, 17,501మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. 88.42 శాతం నమోదు అయిందన్నారు

# మాటలకు కాదు- సేవకుడికే విజయం

**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 14** వెల్దుర్తి గ్రామంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఎంతో బాధ్యతతో, ఆలోచనతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామ పెద్దలు, సామాజిక కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు చేసే హామీలు ఎన్నికల అనంతరం అమలు కావడం చాలా అరుదుగా ఉంటుందని వారు తెలిపారు.

ప్రజలు డబ్బులు, మద్యానికి లేదా ఇతర ప్రలోభాలకు లోనుకాకుండా గ్రామ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సరైన సర్పంచ్ అభ్యర్థిని ఎంపిక చేయాలని సూచించారు. కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు సంపాదించే అభ్యర్థిని కాకుండా, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న, ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి సేవ చేసే నిజమైన ప్రజాసేవకుడిని ఎన్నుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థికే ప్రజలు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాకుండా గ్రామ అభివృద్ధికి పునాది అని గుర్తుచేశారు.

ఈ ఎన్నికల్లో వెల్దుర్తి గ్రామ ప్రజలు సమిష్టిగా చైతన్యంతో వ్యవహరించి, గ్రామానికి మంచి భవిష్యత్తు అందించే సర్పంచ్‌ను ఎన్నుకోవాలని పలువురు ఆకాంక్ష వ్యక్తం చేశారు





## మార్పు కోసమే బరిలో నిలిచా

### ఉంగరం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి

### స్వత్రంత్ర అభ్యర్థి గోషికే సులోచన యోహాన్

**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 14:** గ్రామంలో మార్పు తేవడం కోసమే పంచాయతీ ఎన్నికలలో బరిలో నిలిచారని ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి గోషికే సులోచన యోహాన్ అన్నారు.ఆదివారం నాడు సంగాయిపేట తాండలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను అభ్యరించారు. యువకులు ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సంగాయిపేట తాండ వాసులు సర్పంచ్ అభ్యర్థి గోషికే సులోచన యోహాన్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ సులోచన భర్త యోహన్ మాట్లాడుతూ సంగాయిపేట గ్రామం మరియు తాండ అభివృద్ధే ధ్యేయంగా తనను గెలిపిస్తే అభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

### నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు...

### - సర్పంచ్ రాము యాదవ్

**మనోహరాబాద్, డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి)** మండలంలోని కొండాపురం గ్రామ సర్పంచ్గా నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు శుభ వందనాలను సర్పంచ్ రాము యాదవ్, అన్నారు. ఆదివారం రెండో విడత ఎన్నికల్లో భాగంగా కొండాపూర్ గ్రామ సర్పంచ్ గా నన్ను గెలిపించిన వారందరికీ ఎల్లవేళల సహకారాల అందిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని సర్పంచ్ రాము యాదవ్ తెలిపారు.



# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

### ప్రభుత్వం నుండి నిధులు తెస్తా.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగుల గారి ప్రవల్లిక మల్లేష్ గౌడ్



కొల్చారం( ప్రజాజ్యోతి) డిసెంబర్ 14: కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనతో కిష్టాపూర్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని బ్యాటు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నాగుల గారి ప్రవల్లిక మల్లేష్ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు కిష్టాపూర్ గ్రామంలో వార్డు సభ్యులతో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బ్యాటు గుర్తుకు ఓటు వేసి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ప్రజలకు నిరంతరం అందేలా కృషి చేస్తానన్నారు. ప్రజాపాలనలో మురికి కాలువల నిర్మాణానికి సిసి రోడ్ల ఏర్పాటు చేస్తానన్నారు. బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు మహిళలు ఉన్నారు.

# ఒక్క సారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి

### కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా మల్లగారి విమల (విఠల్ రెడ్డి)

### కడ్పల్ గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా గెలిపించాలి....

### కడ్పల్ లో కాంగ్రెస్ - కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య హెూరా హెూరీ పోటీ

సిర్గాపూర్ డిసెంబర్ 14(ప్రజాజ్యోతి) :సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామ కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లగారి విమల విఠల్ రెడ్డి సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు. గతంలో ఎంపీటీసీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి 60 ఓట్ల మెజారిటీతో పరాజయం పాలయ్యారు. కడ్పల్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల గుండెలను నోచుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఉంగరం గుర్తు సింబల్ లభించింది. ఈ సందర్భంగా మల్లగారి విమల విఠల్ రెడ్డి మాట్లాడుతూ...ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం, సంక్షేమ పథకాలను ప్రజలందరికీ సమర్థవంతంగా అందించడం తమకు అనుకూలంగా మారిందని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలే తన విజయానికి ప్రధాన కారణమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులుగా ఉన్నారని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మల్లగారి విమల (విఠల్ రెడ్డి)కి కెటాయించిన ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ధీమా వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఆశీర్వదించి ఒక్క సారి అవకాశం ఇచ్చి



గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా ప్రచారంలో అభ్యర్థుల భార్యలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల భార్యలు పోటాపోటీగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ మహిళలు, యువతులలో ఉత్సాహం నింపుతున్నారు.





# రామాయంపేట మండల సర్పంచ్ విజేతలు

### నాలుగు స్థానాల్లో పోటా పోటీ ఉత్కంఠ

### 16 పంచాయతి స్థానాల్లో అక్కన్నపేట స్థానంల రీ రీడ్ కౌంటింగ్ తో ఆలస్యం

రామాయంపేట మండల వ్యాప్తంగా 16 గ్రామపంచాయతీలో రెండో విడత ఎన్నికల సంగ్రామం ఆదివారం నాడు పూర్తయింది..రామాయంపేట మండల వ్యాప్తంగా రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ లో పురుషులు 8307,మహిళలు 9138 మొత్తం ఓట్లు 17445 గ్రామాల వారిగా 88.14 శాతం ఓట్లు పోలయ్యాయని ఎంపీడీవో శాజీలోద్దీన్ తెలిపారు.అదేవిధంగా మండలంలో గ్రామాల వారిగా సర్పంచ్ ల వివరాలు ఇలా ఉన్నాయి. 1.దంతేపల్లి (బిజెపి) మస్కూరి బాలరాజ్ 2.పర్వతాపూర్ (కాంగ్రెస్) తార్యనాయక్ 3.కిషన్ తండా (కాంగ్రెస్) చౌహన్ రాణి రాజు 4. జమ్లాతాండ (కాంగ్రెస్) బన్సీనాయక్ 5.కాట్రియాల (బీఆర్ఎస్) స్రవంతి రాజేందర్ 6.లక్ష్మాపూర్ (బిజెపి) గొల్లపల్లి నవీన్ గౌడ్ 7.తోనిగండ్ల (కాంగ్రెస్) మల్లన్నగారి శివకుమారి 8.ఝాన్సీలింగాపూర్ (కాంగ్రెస్) మానెగల రామకిష్టయ్య 9.అక్కన్నపేట ( ) 10.ప్రగతి ధర్మారం (రెబల్ కాంగ్రెస్) బండారి శ్రీనివాస్ గౌడ్ 11.శివాయపల్లి (బీఆర్ఎస్) పెండల మమత 12.సుతార్ పల్లి (బీఆర్ఎస్) మద్దూరి సునీల్ 13.ఆర్.వెంకటాపూర్ (బీఆర్ఎస్) ఉమా సంజీవరెడ్డి 14.కోనాపూర్ (కాంగ్రెస్) వెంకట్రామిరెడ్డి 15.రాయాలాపూర్ (స్వతంత్ర అభ్యర్థి) గట్టు సుశీల 16.దామరచెరువు (బీఆర్ఎస్) దుంపల గీతాంజలి లు ఘన విజయం సాధించారు.



## గ్రామ అభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటేసి సర్పంచ్ గ పరమేష్ ను గెలిపించాలి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ డిసెంబర్ 14( రాజా జ్యోతి)** తుర్కపల్లి గ్రామ అభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటేసి సర్పంచ్గ కుమ్మరి పరమేష్ ను గెలిపించాలి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ మండలం తుర్కాపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పరమేష్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని గుర్తు చేస్తూ, సంక్షేమ పథకాలు నిరంతరంగా కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థినే గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని విమర్శించారు. గ్రామ అభివృద్ధికి అనుభవం ఉన్న నాయకత్వం అవసరమని, అందుకే ఉంగరం గుర్తుకు ఓటేసి పరమేష్కు గెలిపించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో వచ్చేది బి ఆర్ఎస్ ప్రభుత్వమే నాని ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

## గ్రామ అభివృద్ధి కోసం నేను సిద్ధం,-బ్యాట్ గుర్తు కు ఓటు వేసి గెలిపియండి

- నిరంతరం అభివృద్ధి వైపే న చూపు.
- గ్రామం సస్యశ్యామలం చేయడమే నా లక్ష్యం.
- అందరూ సహకరించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి.
- సర్పంచ్ అభ్యర్థి వడ్ల అంజలి, బ్రహ్మయ్య.





**నారాయణఖేడ్ డిసెంబర్ 14( ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగామ గ్రామంలో మూడవ విడత స్థానిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వడ్ల అంజలి ఇంటింటి ప్రచారం నిర్వణలో భాగంగా గ్రామ అభివృద్ధి కోసం నేను సిద్ధంగా ఉన్నానని మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి నన్ను గెలిపిస్తే నిరంతరం గ్రామ సేవలో ఉంటానన్నారు. నా లక్ష్యం గ్రామని సస్యశ్యామలం చేయడం నా లక్ష్యమన్నారు. గ్రామ ప్రజలు నిరంతరం అభివృద్ధి వైపు ఉంటూ అభివృద్ధి చేయాలనే నా లక్ష్యాన్ని మీరు తోడై నన్ను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పని కృషితో నాన్యత తో కూడిన పని చేస్తానన్నారు. గ్రామంలో ఏ కాలంలో ఏ సమస్య వచ్చినా నేను ఉంటానన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత ఎన్నికల పోలింగ్

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మెదక్ ఆర్డీవో రమాదేవి



**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 14:** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది.ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. మెదక్ మండలం పాతూరూ గ్రామపంచాయతీలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని, పోలింగ్ కేంద్రం లోని ఏర్పాట్లను,వసతులను పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంపు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన వీల్ చైర్స్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని ఆర్డిఓ తెలిపారు.



# నిరంతరం మీ సేవకుడిలా గ్రామ అభివృద్ధికి పాటుపడతా

## కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని వెంకట్ గౌడ్ (గజిని)

**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 14:** కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి నిరంతరం మీ సేవకుడిలా గ్రామ అభివృద్ధికి పాటు పడతానని అప్పాజీపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం లో గ్రామ ప్రజలకు కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని వెంకట్ గౌడ్ ( గజిని) విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు వార్డు సభ్యులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వాడ వాడల ప్రచారం నిర్వహించారు. అధికార పార్టీ ప్రజా పాలనలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని అన్నారు. వృద్ధాప్య పెన్షన్లు ఆసరా పెన్షన్లు వితంతు పెన్షన్లు అర్హులకు అందరికీ లబ్ధిదారుల ఇంటికి వచ్చి పంపిణి చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి నాయకుడిగా కాదు మీ సేవకుడిగా పని చేస్తానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.నాయకులు పయాజ్ పాషా, నాగరాజు గౌడ్,వీరేశం, కాదూరి కిషన్, కృష్ణ,రఘుపతి భాగేష్, రమేష్, సురేష్,కార్యకర్తలు మహిళలు తదితరులున్నారు.



